క్లుప్తంగా

నియామకం


చందూనాయక్

గూడూరు: మండలంలోని ఏపూరుకు చెందిన బానోతు చందూనాయక్‌ను ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు గురువారం సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



గూడూరు: మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్ ఆవరణలో గురువారం పీఆర్టీయూ తెలంగాణ 2023 క్యాలండర్‌ను పీజీ హెచ్‌ఎం స్వరూపతో పాటు సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ నాయకులు చింత బాలయ్య, నామాల్వర్, పగడయ్య, గట్టు వేణు, ఊకె లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లుయాదవ్, రవి, శ్రీధర్, నర్సయ్య, శరత్, కల్యాణి, సదాశివ పాల్గొన్నారు.

మూడు ఇళ్లలో చోరీ

కురవి: మండల కేంద్రంలోని చెంచు కాలనీలో మూడు ఇళ్లలో రెండు రోజుల క్రితం చోరీ జరిగిన విషయం గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల నర్సింహ, మండల సతీష్, తుమ్మ వెంకన్నలు పని కోసం వేరే గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో ఇళ్లల్లో ఎవరూ లేని సమయంలో రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు కురవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చోరీకి గురైన ఇళ్లను వారు పరిశీలించారు.

బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ



కురవి: మండలంలోని కొత్తూరు(జీ) శివారు తాట్యతండాలో పలువురిని మంత్రి సత్యవతి రాథోడ్ గురువారం పరామర్శించారు. జాటోత్ వాల్య భార్య పకిరిబాయి గత సంవత్సరం మరణించగా.. పరామర్శించి ఓదార్చారు. టేకు కలపతో రూపొందించిన పకిరిబాయి ప్రతిమ వద్ద నివాళులర్పించారు. ఇదిలా ఉండగా.. తండాకు చెందిన సామాజిక కార్యకర్త, సైక్లిస్ట్ బోడ వినోద్‌కుమార్‌ను సన్మానించారు.

మహాసభలను జయప్రదం చేయండి



కేసముద్రం: మహబూబాబాద్‌లో ఈనెల 28, 29వ తేదీల్లో నిర్వహించనున్న పీఓడబ్ల్యూ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు జక్కుల కొమురక్క పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. భూస్వామ్య, సామ్రాజ్యవాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పీఓడబ్ల్యూ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆంగోతు తార, పెరుమాండ్ల లలిత, నాగలపాటి లలిత, సాంబలక్ష్మీ, పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

కేసముద్రం: ఏండ్ల తరబడిగా స్కూల్‌లలో పనిచేస్తున్న స్కావెంజర్‌ల(స్వీపర్) పెండింగ్ వేతనాలకు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఆసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వీపర్‌లకు నెలకు కేవలం రూ.2,500 అందిస్తున్నారని, అదికూడా ప్రతి నెల ఇవ్వకుండా అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వేతనాలను పెంచి, నెల నెలా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సురేష్, రవి, స్వరూప పాల్గొన్నారు.

గుడిసెలకు పట్టాలివ్వాలి

ములుగు రూరల్(గోవిందరావుపేట): ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం పస్రా పంచాయతీ పరిధిలో గుడిసెవాసులతో మాట్లాడారు. పేదలు గుడిసెల వేసుకున్న భూమికి అక్రమ పత్రాలు చూపుతూ భూస్వాములు కోర్టు స్టేఆర్డర్లు తెచ్చుకుంటున్నారని అన్నారు. నిరుపేదలపై పోలీసు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. భూస్వాముల కబ్జాలో ఉన్న భూమిని ప్రభుత్వ భూమిగా సర్వేలు నిర్వహించి కలెక్టర్ తహసీల్దార్‌కు అప్పగించారని అన్నారు.

రెండో విడత ‘కంటి వెలుగు’

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని అవసరం ఉంటే మందులు, కళ్లద్దాలు తీసుకోవాలని చెప్పారు. శిబిరాల వద్ద ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.
– సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్: కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్


దంతాలపల్లి: శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీపీఓ


మరిపెడ: ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్


గూడూరు: గూడూరులో..


మహబూబాబాద్ రూరల్: మల్యాలలో..


కేసముద్రం: కంటిపరీక్షల కోసం వచ్చిన జనం


బయ్యారం: మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్


గంగారం: కామారంలో..


తొర్రూరు: గుడిబండ తండాలో..


కొత్తగూడలో..


నెల్లికుదురు: పరిశీలిస్తున్న సూర్యనారాయణ


డోర్నకల్‌లో..


పెద్దవంగర: అవుతాపురంలో..


చిన్నగూడూరులో..

బురదలోకి దిగి సీపీఐ శ్రేణుల నిరసన


నిరసన తెలుపుతున్న సీపీఐ శ్రేణులు

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు రెడ్డిబజారులో 15 ఏళ్ల క్రితం సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాలనీకి కొందరి ప్రయోజనాల కోసం మురుగునీటి కాల్వను డిజైన్ మార్చడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తుందని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో కాలనీ వాసులు గురువారం బురదనీటిలో దిగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. బంధం చెరువుకు వెళ్లాల్సిన మురుగు కాల్వను మార్చి నిర్మించడం వల్లనే కాలనీ సమీపంలోకి మురుగు చేరి దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. అర్ధంతరంగా నిలిపివేసిన కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే అధికారులు, మున్సిపల్ కమిషనర్, చైర్మన్ స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. మురుగునీరు నిలిచే ప్రాంతాన్ని మున్సిపల్ డీఈ ఉపేందర్ పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, నాయకులు చిదిరాల జ్ఞానేశ్వర్, పురం భాగ్యమ్మ, నిదిగొండ సత్యం, వెంకన్న, ఉస్మాన్, మల్లికార్జున్, బస్వ శ్రీను, శోభ, కిరణ్మాయి, కవిత, విజయ, ఉపేందర్, శాంతమ్మ పాల్గొన్నారు.

కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలి

నెల్లికుదురు/దంతాలపల్లి: భారతదేశ వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) డివిజన్ నాయకుడు ముంజంపల్లి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపి తహసీల్దార్ యోగేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టం అమలు చేసి జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి 100 రోజుల పని కల్పించి రోజుకు రూ,600 వేతనం ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికుల కుటుంబాల్లో పనిచేస్తున్న వారందరికి ప్రభుత్వమే జీవిత భీమ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండపెల్లి వెంకటేశ్వర్లు, ఏరుగొండ శ్రీను, సంపత్, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కూలి రేట్లు పెంచాలని కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న భవన నిర్మాణ రంగం కార్మికులు

గార్ల: పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం గార్లలో భవన నిర్మాణ రంగం కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. భవన నిర్మాణ రంగం సుతారి మేస్త్రీ కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. కూలీల రేట్లు పెంచేంత వరకు మేస్త్రీలు, కూలిలు పనులు బంద్ చేయాలని ఆయన కోరారు. ఈ ధర్నాలో మేస్త్రీలు బిక్కన్, రాజేష్, హమీన్, అక్బర్, మదార్, యాకూబ్, సత్యం, రవి, వీరన్న, నాగరాజు, రఘు, ఉపేందర్, క్రాంతి, సుమ్మి, బుజ్జి, సుగుణమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం దారి అధ్వానం

చిన్నగూడూరు: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో జరిగే కంటి వెలుగు శిబిరానికి వెళ్లే దారి అధ్వానంగా మారింది. రోడ్డు గుంతలమయంగా మారడంతో వృద్ధులు, దివ్యాంగులు శిబిరానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శిబిరానికి తోడు లేనిదే వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రిని నిర్మించి కల్వర్టు నిర్మాణంలో జాప్యం జరగడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. రెండు రోజుల క్రితమే జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ, మండల పరిషత్ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


గుంతల రోడ్డుపై వెళ్తున్న వృద్ధురాలు

రైల్వేస్టేషన్‌లో అన్నదానం


అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

మహబూబాబాద్ రూరల్ : షిర్డీ సాయిబాబా అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో గురువారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. షిర్డీ సాయి అన్నదాన కమిటీ ట్రస్ట్ అధ్యక్షుడు కుంచారపు నారాయణమూర్తి అధ్వర్యంలో కమిటీ సభ్యులు జంపిరావు, పులఖండం వేణుగోపాల్, ప్రేంచంద్ వ్యాస్, యాదా సోమయ్య, కర్లపాటి కృష్ణారావు తదితరులు సుమారు 300 మందికి, అంతకుముందు శ్రీ సాయి మందిరంలో భక్తులకు అన్నదానం చేశారు.


అన్నదానం చేస్తున్న తల్లిదండులు, స్నేహితులు

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన ఊడుగుల సంతోష్ జయంతి సందర్భంగా తల్లిదండ్రులు ఊడుగుల ఐలయ్య, మంజుల అతని స్నేహితలతో కలిసి గ్రామంలోని అమ్మఒడి అనాథ ఆశ్రమంలో అన్నదానం చేశారు. 50కేజీల బియ్యం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాలలో కబడ్డీ ఆడుతుండగా ప్రమాదవశత్తు గాయపడి మెదడులో రక్తం గడ్డకట్టి బ్రెయిన్ డెడ్ కావటంతో తన కుమారుడి అవయవాలు ఏడుగురికి దానం చేసినట్లు సంతోష్ తల్లిదండ్రులు గుర్తు చేసుకుని విలపించారు.

ప్రొఫెసర్ నారాయణకు సన్మానం


నారాయణను సన్మానిస్తున్న నాయకులు

గంగారం : కాకతీయ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్‌గా ప్రమోషన్ పొందిన డాక్టర్ ఈసం నారాయణను గంగారం మండల కేంద్రానికి చెందిన ఆదివాసీ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘం నాయకులు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు కల్తి ఆనందరావు, ముడిగ రాంచందర్, సువర్ణపాక సమ్మయ్య, సమ్మయ్య, లక్ష్మీనర్సు, లక్ష్మీనర్సు, రమేష్, వెంకటేశ్వర్లు, మహేందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సూరయ్య, లక్ష్మయ్య, నర్సయ్య, చుంచ మహేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మైనార్టీ కళాశాలలో అడ్మిషన్ల అవగాహన సదస్సు బుధవారం నిర్వహించి అధికారులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారి బి.శ్రీనివాస్, మైనార్టీ శాఖ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీపాల మాట్లాడారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు మక్బూల్ పాష, అంజద్‌అలీ, అకాడమిక్ కోఆర్డినేటర్ రుహిణ, ప్రిన్సిపాల్, జి.శ్రీనివాస్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు వనజ, రాజ, సుధ, పుష్పలత, ఇమాముద్దీన్ పాల్గొన్నారు.


కొత్తగూడ: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తగూడ: కొత్తగూడ మండలకేంద్రంలో ఈనెల 29 నిర్వహించనున్న ఆదివాసి సింహ గర్జన బహిరంగ సభ కరపత్రాలు స్థానిక గ్రామ పంచాయతీ కార్యలయ ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాట్లాడారు. ఆదివాసీల హక్కుల కోసం సమైఖ్యంగా తలపెట్టిన సింహగర్జన బహిరంగ సభకు ఆదివాసీలు తరలి రావాలని పిలుపునిచ్చారు. నాయకులు ఆగబోయిన రవి, ఆలూరి రాజు, సిద్దబోయిన బిక్షం, వాసం కుమారస్వామి, నర్సింగరావు, జంపయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


సాయం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణులు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన స్వర్ణకారుడు ఆర్. సమ్మయ్య ఇటీవల మృతిచెందాడు. ఈమేరకు మండలానికి చెందిన పలువురు విశ్వబ్రాహ్మణులు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేలు, రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బోగోజు నాగేశ్వరాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు జగదీశ్వర్, ఉపాధ్యక్షుడు బోగోజు వేణుగోపాలాచారి, నర్సింగోజు లక్ష్మణాచారి, ప్రసాద్, కిరణ్, శరత్, నవీన్, తిరుపతి పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న రామ్మోహన్ రెడ్డి, తదితరులు

పరామర్శ

మహబూబాబాద్ రూరల్: పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ గాదె ప్రవీణ్ రెడ్డి తల్లి ప్రమీలదేవి మృతిచెందగా ఆ కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి గురువారం పరామర్శించారు. ప్రమీలదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గుండా రాజశేఖర్, కేసముద్రం వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి ఉన్నారు.

వెదజల్లే పద్ధతితో లాభాలు

ఖానాపురం : వరి పంట సాగులో వెదజల్లే(తడి) పద్ధతితో అధిక లాభాలు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని ఖానాపురం, ధర్మరావుపేట గ్రామాల్లో వరి వెదజల్లే పద్ధతులతో పాటు మొక్కజొన్న పంటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పద్ధతి ద్వారా రైతులకు ఖర్చు ఆదా అవుతుందన్నారు. కూలీల కొరతను అధిగమించడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. మొక్కజొన్న పంటల్లో కత్తెరపురుగు నివారణ కోసం వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. సంతోష్, సంధ్య, నాగరాణి, రవి, వల్లెపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దాడిలో జీపీ సిబ్బందికి గాయాలు


గాయపడిన భాస్కర్

కేసముద్రం: కేసముద్రంస్టేషన్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న భాస్కర్‌పై, గురువారం మరో వ్యక్తి దాడి చేయడంతో తలకు తీవ్రగాయమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జీపీలో డ్రైవర్‌గా పనిచేస్తున్న భాస్కర్ తోపాటు, మరో వ్యక్తికి మధ్య గొడవ తలెత్తింది. ఈక్రమంలో భాస్కర్ తలపై మరోవ్యక్తి రాయితో దాడిచేయడంతో గాయపడ్డాడు. కాగా, బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపాడు.

వరినాట్ల జోరు

వరినాటు వేస్తున్న కూలీలు


జిల్లాలో యాసంగి వరినాట్లు జోరందుకున్నాయి. రైతులు పంటల సాగులో బిజీబిజీగా గడుపుతున్నారు. కొంతమంది రైతులు కూలీలతో వరినాట్లు వేయిస్తుండగా.. మరికొందరు వెదజల్లే పద్ధతిలో వడ్లు అలుకుతున్నారు.
–మహబూబాబాద్ రూరల్


వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన వరిపొలం

రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలి



నిరసన తెలుపుతున్న గొల్లకురుమలు

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీని తక్షణమే చేయాలని ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గొల్ల కురుమల ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా గొర్లను పంపిణీ చేయాలని, అదేవిధంగా గొర్లు మేపేందుకు 10 ఎకరాల భూమిని కెటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, యాకయ్య, వీరయ్య, కరుణాకర్, నర్సింహస్వామి, బయ్యకుమార్ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు నిధులు మంజూరు


విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీపీ

దంతాలపల్లి: కుమ్మరికుంట్ల నుంచి గున్నెపల్లి గ్రామం మీదుగా నర్సింహులపేట వరకు ఆరు కిలోమీటర్ల రోడ్డుకు రూ.9.60కోట్లు మంజూరైనట్లు ఎంపీపీ ఒలాద్రి ఉమ మండలప్రజా పరషత్ కార్యాలయంలో బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 30 సంవత్సరాల క్రితం ఈరోడ్డు మంజూరై రద్దు అయిందని దీంతో కుమ్మరికుంట్ల, గున్నెపల్లి, పడమటిగూడెం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కార్యక్రమంలో వేణు, సంపెట రాము, మల్లారెడ్డి, రాధిక, ఉప్పల్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో ప్రయోజనాలు

కొడకండ్ల: రైతులు సేంద్రియ సాగు చేయడం ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని లోడి సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్ అన్నారు. గురువారం గిర్నితండలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 16 గ్రామాల్లో పేదరిక నిర్మూలనలో భాగంగా సన్న, చిన్న కారు రైతులకు రసాయన రహిత పంటల సాగుకై సేంద్రియ సాగు కోసం జీవామృతం, డీకంపోజర్ ఘనజీవామృతం తయారు చేసుకొనేందుకు ఇన్‌పుట్‌లు, డ్రమ్స్, ఎల్లో బ్లూ ప్లేట్స్ అందిస్తున్నామన్నారు. సేంద్రియ సాగుతో రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందని, మంచి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు డ్రమ్ములు, ఇన్‌పుట్‌లు ఆయన పంపిణీ చేశారు. సంస్థ కోఆర్డినేటరు సతీష్‌రెడ్డి, టెక్నికల్ కోఆర్డినేటరు శౌరెడ్డి, ఆర్గనైజర్లు బాకి శ్యాంప్రసాద్, శ్రీనివాస్, రహమాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.